

శ్రీపెద్దమ్మ తల్లి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు



మహబూబాబాద్‌లో ముసాయిదా మార్కెట్ బిల్లు ప్రతులను దహనం చేస్తున్న రైతు సంఘ నాయకులు



తొర్రూరులో ముసాయిదా ప్రతులను దహనం చేస్తున్న సీపీఐ(ఎంఎల్), ఏఐయూకేఎస్ సంఘం నాయకులు



గార్ల : సీతంపేటలో క్రీడలను ప్రారంభిస్తున్న మాజీ ఎంపీటీసీ

## క్యాలెండర్ ఆవిష్కరించిన తక్కళ్లపల్లి

మహబూబాబాద్(నమస్తే తెలంగాణ), జనవరి 13 : జిల్లా కేంద్రంలోని గోపాలపురం శ్రీపెద్దమ్మ తల్లి దేవాలయ ట్రస్ట్ నూతన సంవత్సర క్యాలెండర్ సోమవారం క్యాంపు ఆఫీసులో ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముదిరాజ్ కులస్తులు విద్యారంగలో వెనకబడి ఉన్నారని, ప్రతి కుటుంబం నుంచి విద్యావంతులుగా రాణించాలన్నారు. ఐక్యంగా ఉంటూ రాజకీయంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ చైర్మన్ గుండెల రాజు, ముదిరాజ్ హన్మంతునిగడ్డ, నడిగడ్డ అధ్యక్షులు భూం నాగరాజు, కొప్పు ఉప్పలయ్య, నాయకులు వేములకొండ ఐలయ్య, నర్సయ్య, నారాయణ, శ్రీనివాస్, బొల్ల వీరన్న, పిట్టల భిక్షం, బోయిని వెంకన్న, కోశాధికారి భూముల వెంకన్న, డైరెక్టర్లు చెన్నబోయిన సోమయ్య, శ్రీరాములు, యాదగిరి, ఐలయ్య, నవీన్ పాల్గొన్నారు.

## ట్రై సైకిల్ అందజేత

ఇనుగుర్తి, జనవరి 13 : మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెంది న ఏర్పుల ఉప్పలయ్య అనారోగ్యం బారిన పడగా, కుడికాలును పూర్తి గా వైద్యులు తొలగించారు. అప్పటి నుంచి ఆయన ఇబ్బందిపడుతుండగా, గమనించిన గ్రామానికి చెందిన చిర్రగోని కిరణ్ రూ.8వేలతో ట్రై సైకిల్‌ను కొని సోమవారం బాధితుడు ఉప్పలయ్యకు అందజేశారు. కిరణ్‌ను గ్రామస్తులు అభినందించారు.



బాధితుడికి ట్రై సైకిల్ అందిస్తున్న కిరణ్

## సాంకేతిక పరిజ్ఞానం కలిగి ఉండాలి

గార్ల, జనవరి 13: రైతులు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం కలిగి ఉండాలని కృషి రీప్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ధరావత్ జానకీరామ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని యువ రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. కాలనుగుణంగా నూతన సాంకేతిక విధానం ద్వారా వ్యవసాయం మంచి దిగుబడి, ఆదాయం పొందవచ్చన్నారు. ప్రతిఒక్కరూ శాస్త్రవిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రామ్‌నాయక్, బాబూరావు, సర్వేశ్ ,రవి, బన్సీలాల్, తరుణ్, భాస్కర్ పాల్గొన్నారు.

# నల్ల చట్టాలను రద్దు చేయాలి

**పలు సంఘాల ఆధ్వర్యంలో వెల్లువెత్తిన నిరసనలు**

**జిల్లావ్యాప్తంగా ముసాయిదా బిల్లు ప్రతుల దహనం**

మహబూబాబాద్(నమస్తే తెలంగాణ),జనవరి 13 : నూతన వ్యవసాయ మార్కెట్ ముసాయిదా బిల్లును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఎస్‌కేఎం ఆధ్వర్యంలో ముసాయిదా బిల్లు ప్రతులను బోగీ మంటలో దహనం చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘ నాయకులు మాట్లాడుతూ.. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం నూతన మార్కెట్ విధాన ముసాయిదా బిల్లు తీసుకొచ్చి, కార్పొరేట్లకు లాభం చేస్తున్నదని, రైతులను నట్టేట ముంచుతున్నదని మండిపడ్డారు. బిల్లులో మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేస్తున్నట్లు కేంద్రం బహిరంగంగా ప్రకటించి, రాతపూర్వకంగా రాసి ఇచ్చిన హామీలను బుట్టదాఖలు చేస్తున్నదన్నారు. దొడ్డిదారిన మరో రూపంలో అమలు చేయడానికి ఈ బిల్లు తెస్తున్నారని అన్నారు. గతంలో 50 రోజులు నిరాహార దీక్ష చేసిన పంజాబ్ రైతు ఉద్యమ నాయకుడు జగత్‌సింగ్ ఆరోగ్యం పూర్తిగా క్షీణించడంతో వెంటనే కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని దీక్షను విరమింపజేస్తూ నల్ల చట్టాలను రద్దు చేసిందన్నారు. మళ్లీ కొత్తగా వాటినే అమలు చేయాలని చూస్తున్నదన్నారు. కేంద్రం తన విధానాలను మార్చుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు దేవేందర్, బండారి ఐలయ్య, పైండ్ల యాకయ్య, గునిగంటి రాజన్న, చింతకుంట్ల వెంకన్న, నందగిరి వెంకటేశ్వర్లు, చిన్న చంద్రన్న, నల్లు సుధాకర్, మేక వీరన్న, సక్రు, మైల యాకన్న, సత్యం పాల్గొన్నారు.

### వెంటనే ఉపసంహరించుకోవాలి

బయ్యారం, జనవరి 13 : జాతీయ వ్యవసాయ మార్కెట్ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ బయ్యారం మండల కార్యదర్శి బిల్లాకంటి సూర్యం అన్నారు. సోమవారం ఆయన స్థానిక నాయకులతో కలిసి బయ్యారం మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద ముసాయిదా బిల్లుల ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా సూర్యం మాట్లాడుతూ.. రైతుల ఆర్థికాభివృద్ధికి తోడ్పడతామని చెప్పి దేశంలో రెండోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ఇప్పుడు మోసం చేస్తున్నదన్నారు. రైతు వ్యతిరేక వ్యవసాయ చట్టాలు తీసుకొచ్చిన మోదీ ప్రభుత్వం రైతుల ఉద్యమంతో వెనక్కి తగ్గిందని, కానీ, మళ్లీ అదే పాత చట్టాలకు రూపం మార్చి అమలు చేయడం కోసం నూతన జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానం తీసుకొస్తుందని తెలిపారు. అం దులో భాగంగానే ముసాయిదా బిల్లును ప్రవేశపెడుతున్నదని, వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఉద్యమాలను బలోపేతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు జక్కుల యాకయ్య, లచ్చయ్య, ధనంజయ , జల్లి వెంకన్న, శ్రీను, నరసింహారావు, రాంబాబు పాల్గొన్నారు.

### గంగారంలో..

గంగారం : రైతాంగ వ్యతిరేక నల్లచట్టాలను అమలు చేయొద్దని అఖిల భారత ఐక్య రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రభాకర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని కొడిశలమిట్ట గ్రామంలో సంఘం నాయకులతో ఆయన నూతన వ్యవసాయ మార్కెట్ విధానం ముసాయిదా ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ మాట్లాడుతూ.. 13 నెలల పోరాటం చేస్తే రద్దు చేస్తానని చెప్పి మాట తప్పారని అన్నారు. దేశంలో ఇప్పటికీ 65శాతం మంది ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని అన్నారు. మార్కెట్ల ప్రైవేటీకరణ దేశ ఆహార భద్రతపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. నల్ల చట్టాలను రద్దు చేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో అఖిల భారత ఐక్య రైతు కూలీ సంఘం నాయకులు వీరస్వామి, నాగేశ్వరావు, శ్రీను, నారాయణ, వెంకన్న పాల్గొన్నారు.

### మార్కెట్ల రద్దు కుట్రలను ఛేదిద్దాం..

తొర్రూరు, జనవరి 13 : కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన వ్యవసాయ మార్కెట్ల విధానాన్ని రద్దు చేయాలని సీపీఐ(ఎంఎల్)జిల్లా నాయకుడు కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు. సోమవారం తొర్రూరులో సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్‌కేఎం) పిలుపు మేరకు అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయూకేఎస్) ఆధ్వర్యంలో నూతన మార్కెట్ ముసాయిదా ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని ఢిల్లీలో రైతులు 13నెలలు పోరాడితే రద్దు చేస్తామని మాటిచ్చి, తప్పిన మోదీ రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ కంపెనీలకు రైతులు తమ పంటలను విధిలేక అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) నాయకుడు వీరన్న, ఏఐయూకేఎస్ మండల అధ్యక్షుడు గజ్జి యాకయ్య, నాయకులు దేవ, బాలు, వెంకన్న, భిక్షం, వెంకటయ్య, లింగయ్య, సారయ్య పాల్గొన్నారు.



బయ్యారం: ముసాయిదా ప్రతులను తగులబెడుతున్న ఎన్డీ మాస్‌లైన్ నాయకులు



గంగారం: కొడిశలమిట్టలో ముసాయిదా ప్రతులను దహనం ఎన్డీ మాస్‌లైన్ నాయకులు

## క్రీడలతోనే మానసికోల్లాసం

గార్ల, జనవరి 13: క్రీడలతోనే మానసికోల్లాసం కలుగుతుందని మాజీ ఎంపీటీసీ గుండెబోయిన నాగమణి అన్నారు. సోమవారం సీతంపేట గ్రామంలో గుమ్మడి మహేశ్ జ్ఞాపకార్థం మండలస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామీణ క్రీడల్లో యువత ప్రతిభ చూపితే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాలోత్ హనుమంతు, వీర్యా, గండు శ్రీను, రాంబాబు, అచ్చుత్ పాల్గొన్నారు.

### క్రీడలతో స్నేహసంబంధాలు కొనసాగుతాయి

కురవి, జనవరి 13 : క్రీడలతో స్నేహసంబంధాలు కొనసాగుతాయని ఏఎస్సై వెంకన్న అన్నారు. కురవి మండలం నేరడ గ్రామంలో ఎస్‌ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడలను సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, నాయకులు కడియం సత్యం, జక్కలు మల్ల య్య, కొండబత్తుల వెంకన్న, కొమ్ము మల్లయ్య, గండి వెంకన్న, ఎస్ఎఫ్ఐ నాయకులు పట్ల మధు, సూర్యప్రకాశ్, వెంకటేశ్వర్లు, నరేశ్, సూ ర్యకిరణ్, భగత్, రంజిత్, తిలక్ పాల్గొన్నారు.

### చిల్కోడులో మండల స్థాయి క్రికెట్ పోటీలు

డోర్నకల్, జనవరి 13: చిల్కోడు గ్రామంలో మండల స్థాయి క్రికెట్ పోటీలను ఎస్సై వంశీధర్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో ఆడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాయల వెంకటబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్‌యాదవ్, బీఆర్ఎస్ నాయకులు రాయల నరేశ్, కాడెం బాబు, గాదె లక్ష్మీనారాయణ, ఆకునూరి సురేశ్ పాల్గొన్నారు.

### యువత సమాజానికి ఆదర్శంగా నిలవాలి

తొర్రూరు / పెద్దవంగర, జనవరి 13 : యువత సమాజానికి ఆదర్శంగా నిలవాలని తొర్రూరు, పెద్దవంగర మండలాల ఎస్సైలు ఉపేందర్, క్రాంతికిరణ్ అన్నారు. కబడ్డీ క్రీడలను కంఠాయపాలెంలో ఎస్సై ఉపేందర్, ఉప్పరగూడెంలో ఎస్సై క్రాంతికిరణ్ ప్రారంభించి మాట్లాడారు. యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. క్రీడలపై దృష్టి పెట్టాలన్నారు.



కంఠాయపాలెంలో మాట్లాడుతున్న ఎస్సై ఉపేందర్

## లక్ష్యంతో చదవాలి

**ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్**

కేసముద్రం, జనవరి 13: విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని పట్టుదలతో ప్రయత్నిస్తే విజయం వరిస్తుందని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్ అన్నారు. వేం చెన్నకష్ణారెడ్డి, వేం పురుషోత్తంరెడ్డి జ్ఞాపకార్థం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. బాలికల విభాగంలో సూర్యాపేట ప్రథమ, నల్లగొండ ద్వితీయ బహుమతి, బాలుర విభాగంలో హైదరాబాద్ ప్రథమ, నల్లగొండ ద్వితీయ బహుమతి సాధించాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విప్ మాట్లాడుతూ.. విద్యార్థులు స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రాంనాథ్ కేకన్, డీఎస్పీ తిరుపతిరావు, మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్లు అల్లం నాగేశ్వరరావు, అంబటి మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



బయ్యారం: రామాలయం వద్ద భోగి మంటలు



కురవి: భోగి మంటలు వేస్తున్న యువకులు






కేసముద్రం: ధన్నసరి గ్రామంలో ఓ మహిళ తన ఇంటి ఎదుట వేసిన ముగ్గు



నెల్లికుదురులో బోగి మంటలు కాగుతున్న ప్రజలు

## ఘనంగా భోగి వేడుకలు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సోమవారం భోగి వేడుకలను జిల్లావ్యాప్తంగా ఘనంగా జరిగాయి. తెల్లవారు జామునే భోగి మంటలు వేశారు. తీరొక్క రంగుల ముగ్గులతో లోగిళ్లన్నీ మురిసిపోయాయి. చిన్న పిల్లలపై భోగిపండ్లు పోశారు. అనంతరం దేవాలయాలకు వెళ్లి పూజలు చేశారు.

## కోళ్ల దొంగలను పట్టుకున్న రైతులు

దంతాలపల్లి, జనవరి 13 : వ్యవసాయ భూమిలో పెంచుకుంటున్న కోళ్ల దొంగలను రైతులు పట్టుకున్న ఘటన మండలంలోని దాట్ల గ్రామంలో సోమవారం జరిగింది. మరిపెడ మండలం రాంపురం గ్రామానికి చెందిన రైతు చంద్రశేఖర్, మద్దిరాల మండలం జీ కొత్తపల్లికి చెందిన నాగయ్యకు దాట్ల గ్రామ శివారులో వ్యవసాయ భూమి ఉన్నది. అందులో కోళ్లను పెంచుతున్నారు. కాగా, రెండేళ్లుగా తరచూ కోళ్లు చోరీకి గురవుతున్నాయి. ఈ నెల 12 రాత్రి దాట్ల గ్రామానికి చెందిన నలుగురు కోళ్ల దొంగతనం చేస్తుండగా పట్టుకొని పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు రైతులు తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలి

మహబూబాబాద్(నమస్తే తెలంగాణ), జనవరి13 : ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీస్, ఎంఎస్పీ నాయకులు మంద కుమార్, గుగ్గిళ్ల పీరయ్య, దుప్పెల్లి అనిల్ డిమాండ్ చేశారు. సోమవారం మల్యాల గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో నిర్వహించే 'వెయ్యి గొంతులు.. లక్ష డప్పులు' సభను విజయవంతం చేయడం కోసం 17న జిల్లా కేంద్రంలో జరిగే సన్నాహక సమావేశానికి కార్యకర్తలు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తప్పెట్ల వెంకన్న, తప్పెట్ల గిరిబాబు, బందెల కిరణ్, బందెల విక్రం, కందిపాటి భిక్షపతి మాదిగ, అంజిబాబు మాదిగ, బందు నగేశ్, మరికంటి వెంకన్న, బంగెల రాములు, తప్పెట్ల రాజు, తప్పెట్ల పవన్, నందల మధు, వేణు, సిరిపురం బన్నీ, శరత్, ఉదయ్ పాల్గొన్నారు.

## విలీన సభను జయప్రదం చేయాలి

కొత్తగూడ, జనవరి 13 : భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) విలీన సభ ఈ నెల 18న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి పసునూరి రాజమల్లు తెలిపారు. కొత్తగూడ మండల కేంద్రలంలోని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పాలడుగుల కృష్ణస్మారక భవనంలో రెండు ఐఎఫ్‌టీయూల విలీనసభ వాల్ పోస్టర్లను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ వద్దని, పర్మినెంట్ ముద్దన్నారు. ఈ నెల 18న నిర్వహించనున్న విలీన సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బూర్క వెంకటన్న, శ్రీశైలం, ఆగబోయిన నర్సక్క, జిల్లా నాయకులు గుగ్గిళ్ల వెంకన్న, రామ్‌సింగ్, ఐఎఫ్‌టీయూ నాయకులు కల్తి రమణయ్య, ఇర్ప శ్రీను, నరేశ్, యుగేంధర్ పాల్గొన్నారు.

# ఘనంగా గోదా రంగనాథస్వాముల కల్యాణం

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గోదాదేవి, రంగనాతస్వామి కల్యాణాన్ని జిల్లా వ్యాప్తంగా ఆలయాల్లో సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కేసముద్రం మండలం అమినాపురంలోని శ్రీ భూనీల సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో, గూడూరు మండలంలోని శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో, మధనాపురం గ్రామంలో, మరిపెడ మండల కేంద్రంలోని మాకుల వేంకటేశ్వర స్వామి ఆలయం, రామాలయంలో, నర్సింహులపేట మండల కేంద్రంలోని వేంకటేశ్వస్వామి, నరసింహస్వామి దేవాలయంలో, తొర్రూరు వేణుగోపాలస్వామి ఆలయంలో, పెద్దవంగర మండలం చిట్యాలలోని సీతారామ ఆలయం, చిన్నగూడూరులోని రామాలయంలో గోదారంగనాయకుల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారి కల్యాణాన్ని వీక్షించి, తరించిపోయారు.



నర్సింహులపేటలో గోదారంగనాథుల కల్యాణం

## దివ్యాంగుల మండల కమిటీ

దంతాలపల్లి, జనవరి 13 : దివ్యాంగుల మం డల కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడి గా దర్శనాల వెంకన్న, ఉపాధ్యక్షుడిగా గాదగాని నగేశ్, కార్యదర్శిగా లింగాల దయాకర్, ప్రధాన కార్యదర్శిగా బుర్ర వెంకటేశ్వర్లు, కోశాధికారిగా కుక్కడపు లింగయ్య, సహాయ కార్యదర్శులుగా బొబ్బలి శ్రీను, కృష్ణారెడ్డిని ఎన్నుకున్నారు.



అధ్యక్షుడు వెంకన్న

# అలరించిన ముగ్గులు

గార్ల, జనవరి 13: ఎల్లంక్షి లక్ష్మీనారాయణ జ్ఞాపకార్థం రాంపు రంలో సంకాంత్రి పండుగ పురస్కరించుకొని సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ముగ్గులు పోటీలు నిర్వహించారు. విజేతలకు సీపీఐ జిల్లా కార్యదర్శి విజయ సారధి, ఎస్సై రియాజ్ పాషా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలోమాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్, మండల కార్యదర్శి వెంకన్న, వజ్రం నాగేశ్వరరా వు, రమేశ్, నగేశ్, సుధాకర్, చంటి, వెంకన్న పాల్గొన్నారు.

### కొత్తగూడలో..

కొత్తగూడ : కొత్తగూడ మండల కేంద్రం లో జేఎల్ ఎన్‌వైసీ యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి, బోగి పర్వదినాలను పురస్కరించుకొని మహిళలకు ముగ్గుల పోటీలు యూత్‌క్లబ్ అధ్యక్షుడు మల్లెల రణధీర్ తెలిపారు. ప్రథమ బహుమతి రూ.4వేలు, ద్వితీయ రూ.3వేలు, తృతీయ రూ.రెండు, నాల్గో బహుమతి రూ.వెయ్యి అందజేశారు.

### సామాజిక సేవే లక్ష్యం

నెల్లికుదురు, జనవరి 13 : ప్రజల్లో చైతన్యం, మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించేలా తమకు తోచిన సాయం చేస్తున్నట్లు కాకతీయ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేముల ఉపేందర్, వెలుకూచి చంద్రప్రకాశ్ అన్నారు. మండల కేంద్రంలోని కాకతీయ ఫ్రెండ్స్ అసోసియేషన్ 18వ వార్షికోత్సవాన్ని సోమవారం అమూల్య గార్డెన్‌లో నిర్వహించారు. మహిళలకు ముగ్గుల పోటీలు, పురుషులకు తాడు గుంజుడు, క్రికెట్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. అలాగే ఇటీవల ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారిని సన్మానించారు. కార్యక్రమంలో కోశాధికారి మద్ది లింగమూర్తి, ఆడిటర్ గంగాధర్, గౌరవ సభ్యులు ఆదిరెడ్డి, మడిపెద్ది వెంకన్న, నాగరాజు, క్రాంతి, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



కొత్తగూడలో ముగ్గులు వేస్తున్న మహిళలు

### దేశ సంస్కృతిని అలవర్చుకోవాలి

తొర్రూరు : దేశ సంస్కృతీ సంప్రదాయాలను యు వత కాపాడుతూ, అలవర్చుకోవాలని నెహ్రూ యువకేంద్రం(ఎన్‌వైకే) వరంగల్ సూపరింటెండెంట్ బానోత్ దేవీలాల్ అన్నారు. సో మవారం ఎన్‌వైకే ఆధ్వర్యంలో మండలంలోని హచ్చుతండా జీపీ లో ముగ్గుల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రదా నం చేశారు. కార్యక్రమంలో నాయకులు వీరన్ననాయక్, అఖిల్‌నాయక్, నవీన్, బాలాజీ, యాకన్న, అశోక్ పాల్గొన్నారు.

## హౌసింగ్ కార్పొరేషన్ చీఫ్ ఇంజినీర్‌కు సన్మానం

కేసముద్రం: రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చీఫ్ ఇంజినీర్ మూడావత్ చైతన్యకుమార్‌ను సోమవారం మండలంలోని తౌర్యాతండాలో సన్మానించారు. పదోన్నతి పొంది మొదటిసారి స్వగ్రామానికి వచ్చిన ఆయనకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూక్యా శ్రీనివాస్‌నాయక్, సింగిల్ విండో వైస్ చైర్మన్ మహేందర్‌రెడ్డి, మాజీ చైర్మన్ బండారు వెంకన్న, డీలర్ రమాదేవి, ఆర్‌ఎంపీ శ్రీహరి పాల్గొన్నారు.



చైతన్యకుమార్‌ను సన్మానిస్తున్న తండా వాసులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం: 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565